

# అందరూ 'అమ్మ'లే!

-సైదులు

సాయంత్ర సంధ్యవేళ రవి వెళ్తూ వెళ్తూ చందమామని పంపిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. సూర్యకిరణాలు అలలపై పడి కొసమెరుపులతో - ఊరడిస్తున్నాయి. మా ఊరు ఏటిగట్టుకు దగ్గరగా ఉండటంచేత ఆ రోజు - ఏదో కలతగా ఉండటంతో అలా... ఏటి గట్టుపై కూర్చున్నాను.

ఎగసిపడుతున్న అలలు నా కాళ్ళను తాకుతూ వెనక్కి వెళ్తూ ఉంటే ఆహా బలే బాగుంది - నా మనసులోని విషాదమంతా దూరం చేసింది కోయిలమ్మ తీయని పాట. వసంతం వస్తే మామిడి చిగుళ్ళు, మామిడి మొగ్గలకు కోయిలమ్మ కూనిరాగం - ఏమిటి ఈ ప్రకృతి వింత ఒక దానితో ఒకటి బంధం. అది విడదీయరానిది. పక్షుల కిలకిలలు చెట్టుపై గట్టుపై అల్పప్రాణుల అల్లరి పనులు ఎంత చూడముచ్చటగా ఉందో - అందుకే కాబోలు ఏ కవి అయినా సాయంత్రంతోనే తన కవిత్వానికి శ్రీకారం చుడతాడు. కన్పించని తీరాన్ని చూస్తూ - అలల తాకిడి చప్పుళ్ళకు ఉలిక్కిపడుతూ ఆనందపు భాష్పాల బరువుతో - ఎదురుచూస్తున్న ఓ అనుభూతిని చూశాను. ఎవరి కోసమో ఆ ఎదురుచూపులు. ఒంటరితనం రాజ్యమేలుతోంది. వెంటనే నా మనస్సు అటువైపుగా మళ్ళింది. ఏదో చెప్పి తన ఒంటరితనాన్ని దూరం చేస్తూ నా మనసుకు తోడు, నా మాటల మూటను విప్పడానికి సాయం, కష్టాలను పంచుకునే అనుభవశాలితో - ఆ మాట ఈ మాట మాట్లాడదామన్న ఆలోచన నా మెదడు నరాలను కంపింపజేశాయి. కాళ్ళకు ఆజ్ఞ జారీచేసి నాకు తెలియకుండానే అటుగా కదిలాయి నా కాళ్ళు.

ముడతలు పడిన చర్మం, బోసినవ్వు, సూర్యుని కొసమెరుపులకు మెరుస్తున్న ఆమె తెల్లని వెంట్రుకలు... ఆరాటపడుతున్న మనసు కొసమెరుపుల కాంతి కనుమరుగవుతుందన్న ఆవేదన ఆమెను ఆవరించక ముందే 'అమ్మా' అని పలకరించాను. ఒక్కసారిగా నన్ను దగ్గరకు తీసుకుని ఎదపైకి చేరదీసి హత్తుకున్నప్పుడు నిజంగా అమ్మ ఒడి ఇంత మధురంతో ప్రేమామృతాన్ని నింపుతుందనే నిజాన్ని ఆ రోజే తెలుసుకున్నాను. నా వీపుపై చేతులతో తడుముతూ ఉంటే 'అమ్మ'కు దూరమైన ఆవేదన ఆగలేక కనురెప్పలను దాటి బయటకు వచ్చింది. ఏదో చెప్పాలని, ఏదో మాట్లాడాలని ఆమె ప్రయత్నిస్తూనే ఆగలేక కనురెప్పలు ఇక ఆపలేక కన్నీటికి దారిచ్చాయి. ఒక్కసారిగా చెరువు గట్టుకు గండిపడినంత వేగంగా ఆ ముడతల ముఖంపై ఒక్కొక్క ముడతను - నీటి ప్రవాహం ఒడ్డు మెరకలను దాటుతున్నట్లు సెలయేటి పరుగులా వచ్చి నా చేతుల్లో పడ్డాయి. కన్నీటిని తుడుచుకుంటూ నీవా బాబూ? మా 'బాబు' అనుకొని దగ్గరకు తీసుకున్నాను. ఏమనుకోకు బాబు' అంటూ ఒక్కసారి వెనక్కి జరిగి నాకు దూరమైంది. వచ్చినట్లే వచ్చి మాతృప్రేమను రుచి చూపి నోటి దగ్గర అమృత భాండాన్ని వెనక్కులాగేసరికి నా మనస్సు చివుక్కుమన్నది. అయినా - ఎందుకు మరోసారి ప్రయత్నం. 'అమ్మా' అని పిలవచ్చా అమ్మ నన్ను అని - అడిగినదే తడవుగా అడుగు ముందుకువేసి 'బాబూ నా బంగారు కొండా' అంటూ మరోసారి తన వొడిలోకి నా తలను వాల్చుకొని తన ఆప్యాయతా హస్తాలతో తడుముతూ 'బాబూ నీవు ఎవరు? ఎందుకొచ్చావ్? ఏదో చెప్పబోయి ఆగిపోయావేం. చెప్పు బాబూ' అంటూ ప్రశ్నార్థకంగా నావైపు చూసింది.

కాని ఆమె మనసులోని మాటలకు అడ్డుకట్ట వేయలేక చెప్పాలన్న ఆ మాటలను మింగుతూ నా కళ్ళ వెంట వస్తున్న కన్నీటిని - తుడుచుకుంటూ ఆమె అనుభవాన్ని, ఎదురుచూపుల్ని ప్రశ్నించాలనుకున్నాను. కాని 'అమ్మ' అనే కమ్మె పిలుపునకు దూరమైన నాకు అమ్మా... అమ్మా అని - మరలా మరలా పిలవాలనిపించి నా పెదాలతో సంఘర్షణ పడ్డాను. ఇంతలో ఆ మాతృమూర్తి మాట్లాడుతుంటే మౌనంగా ఉండిపోయాను. 'బాబూ నిజంగా నీవు మా బాబులాగే ఉన్నావు బాబు... ఇది కలా? నిజమా? బాబులాగా ఉండటం ఏమిటి? నీవు నా బాబువే. రా బాబూ... మన ఇంటికి వెళ్దాం. నా రాక కోసమే బాబూ ఇన్నాళ్ళు ఎదురుచూస్తూ పోయే ప్రాణాన్ని బిగబడుతూ కాలాన్ని భారంగా గడుపుతున్నాను. అవును బాబూ... మన పక్కింటి వాళ్లు నీ కొడుకు ఇక రాడురాడు అని అంటూంటే నా గుండె చెరువయ్యేది. ఇప్పుడు నీవు వచ్చావుగా ఇక వాళ్ళ నోళ్ళు మూపిస్తా' అని ఆప్యాయతతో తన జ్ఞాపకాలను, ఆవేదనతో నాతో పంచుకుంటూంటే ఆనందంతో నా మనస్సంతా నిండిపోయింది. ఇంకా ఆ అవ్వ మాటలు తనివితీరా వినాలని నా మనస్సంతా ఆమె పెదవుల కదలికపై కేంద్రీకరించాను.

'బాబూ నువ్వు చిన్నప్పుడు ఎంత ముద్దుగా బొద్దుగా ఉండేవాడివో?! పక్కింటి ఎల్లమ్మ ఎప్పుడు ముద్దు పెడితే నీ బుగ్గ కందిపోతుందోనని భయపడి దాన్ని దగ్గరకు రానిచ్చేదాన్ని కాదు బాబూ... మల్లెపూల మాలలు కట్టి నీకు పిలక జడలు వేసి పౌడరు రాసి పూలుపెట్టి నా వొడినే గుడిగా చేసి ఆ గుడిలో గురువుగా మారి నీకు గుజ్జిన బువ్వ తినిపిస్తూ... 'అమ్మ' అనే కమ్మని పిలుపును మొదటిగా నేర్పింది నేనే బాబు. నీ ప్రతీ అడుగుల సవ్వడి నా గుండెలపై పడుతుంటే ఎంత ఆనందించేదాన్నో నీ కోసం ఎంతమంది దేవుళ్ళకు ఎన్ని పూజలు చేశానో... నీ బోసినవ్వులు చూస్తూ ఇంటిపని వంట పని అన్నీ మర్చిపోయేదాన్ని. చెట్టుకొమ్మకు చీరకట్టి - ఊయలగా ఊపుతున్నప్పుడు ఆనందపు హద్దులు దాటి ఉంగా... ఉంగా... అంటూ బోసినవ్వుల నీ బుగ్గలు చూసి మురిసిపోయేదాన్ని. బువ్వ తినకుండా నీవు మారాం చేసినప్పుడు బూచోడిని చూపెడితే నీవు భయపడతావేమో అని చందమామను చూపిస్తూ చందమామ పాటతో బువ్వ తినిపించేదాన్ని బాబు. 'బంగారు కొండ' 'బుజ్జికొండ' 'చిట్టి కన్నా' ఇవన్నీ నీ పేర్లే బాబు. ఏ పేరుతో ఎప్పుడు పిలవాలో తెలీక తికమక పడుతుండేదాన్ని. చివరకు నిన్ను

బాబు అని పిలవడం మొదలెట్టి చాలా రోజులయింది. అయినా నా కంటికి కానరాని దూరంలో నీవు ఉంటుంటే నా గుండెలు పగిలిపోతున్నాయి కాని నీవు ఎదగరాని ఎత్తుకు ఎదిగావన్న సంతోషంలో నా బాధను దిగమింగు కుంటూ నీ రాక కోసం ఎదురుచూస్తున్నా. ఏ విధంగా ఉన్నావో - సరిగా వేళకు అన్నం తింటున్నావో లేదో అన్న బెంగ తప్ప నాకే బెంగా లేదు బాబు. నీకు గుర్తు లేదను కుంటా. అసలు నీవు ఎక్కడైనా నిదురపోయేవాడివి కాదు. నా భుజం మీద వేసుకొని జోకొడుతూ పాట వింటూ నిదురలోకి జారుకొనేవాడివి. ఎప్పుడూ నా కొంగు పట్టుకుని తప్పటడుగులు వేస్తూ తిరుగు తుంటే ఎక్కడ కింద పడతావో అని భయపడేదాన్ని. ఇప్పుడు ఎలా పడుకుంటున్నావో? ఎవరు ఆ చంద మామ పాటలు వినిపిస్తున్నారో అని బెంగపెట్టు కున్నా బాబు. అందుకే నా చూపులన్నీ నీ మీదనే నా దిష్టే నీకు తగిలేట్టుంది.

నీకు నడకతోపాటు నడత కూడా నేర్పాలనే తప నతో ఎందరో మహానుభావుల వీరగాథలను [illegible]బుతూ నీ చిన్నారి హృదయం నిండా - ధైర్యాన్ని [illegible]రిపోసి నా పాలతో రంగరించి ఇచ్చేదాన్ని. రాత్రులు నీ పక్కనే పడుకొని నీ మీద చేయి వేస్తేగాని నాకు నిదురపట్టేది కాదు. ఇప్పుడు నీపై చేయి వేయ డానికి నీవు లేక నిదుర పట్టని రోజులు వసంతాలు పూర్తి చేసుకుంటుండగా నీ కోసం ఎదురుచూస్తూ నా కళ్ళకు నీవు కనపడగానే ఆనందంతో ఉప్పొంగి ఆనంద భాష్పాలు వస్తున్నాయి. అంతే మాబు నేనెం దుకు ఏడుస్తున్నాను. ఏడవటంలేదు బాబూ' అంటూ నా కళ్ళ వెంట వస్తున్న కన్నీటిని ఆమె కొంగుతో తుడుస్తూ 'ఇక నాకు ఏ బెంగా లేదు బాబు. నువ్వు ఉన్నావుగా కొండంత అండ.'

నువ్వు పై చదువుల కోసం పట్నం వెళ్తుంటే నా గుండె ఎంత విలపించిందో తెలుసా? నీకేం తెలుసులే ముళ్ళు గుచ్చుకుంటేనే 'అమ్మా' అని అరిచేవాడివి. ఆ బాధనే ఓర్చుకోలేని నీకు నా బాధను చెప్పలేక నీ ఉన్నత శిఖరాలకు నా అనుభవపు మెట్లను వేసి ఎక్కించిన అల సట నీ సూటుబూటు చూసి మరిచిపోయాను. ఆ తీపి జ్ఞాపకాలు నాకు గుర్తులుగానే మిగిలిపోయాయి. అవును బాబూ - ఒక రోజు అదే బాబు నీకు ఉద్యోగం వచ్చిన రోజు నా ఆశలు నీ ఆశయాలు ఫలించిన రోజు నాకు [illegible]మై నా చేయి కాలింది. అయినా నాకు బాధలేదు. కాని ఆనందంలో వేడిగా ఉన్న బెల్లం పానకంలో చేయిపెట్టి కాల్చుకున్న ఆ గాయం ఇంకా మానకపోయినా నీ నోరు తీపిచేశానన్న తృప్తే నాకు మిగిలింది. ఇదిగో బాబూ ఈ గాయాన్ని చూసినప్పుడల్లా నీవు గుర్తుకు వస్తూ నా కళ్ళ లోనే మెదలుతూ ఉంటావు' అని చెబుతూ ఆమె కాలిన చేతిని చూపెట్టినప్పుడు నా కళ్ళు కన్నీటితో బరువె క్కాయి. ఆమె అంతరంగానికి దగ్గరవుతానా అనే భంతో ఆవరించిపోయాయి నా కళ్ళు. ఇంతలో నా వైపు చూసి 'ఏంటి బాబు బాధపడుతున్నావు' అని ప్రశ్నార్థకంగా చూసింది. అప్పుడు ఏం చెప్పాలో తోచక 'ఏం లేదమ్మా' అని వస్తున్న కన్నీటిని ఆపడానికి ప్రయత్నించి సఫలీకృత మయి 'చెప్పమ్మా వినాలని ఉంది నాకు' అని అనడంతోనే 'అవును బాబు నాకూ చెప్పాలని ఉంది. ఇన్నాళ్ళు నాలో దాచుకున్న ఈ మాటల మూటను విప్పాలనే ఆరాటం నన్ను వెంటాడుతూనే ఉంది బాబు అయినా నీవు లేక ఇన్నాళ్లు దాచి ఉంచాను. ఈ మాటల మూట విప్పడానికే బాబు ఇన్నాళ్ళు బతికి ఉన్నది ఈ అవ్వ. ఉద్యోగం పేరుతో నీవు నీ భార్యతో వెళ్తున్న ఆ రోజు కూడా ఈ ఒడ్డున ఉండే బాబూ నీకు చేయి ఊపుతూ చివరిసారిగా నీకు దూరమైంది. నీకు నచ్చిన అమ్మాయితో నీవే పెళ్ళిచే సుకొని పెళ్ళి చేసుకున్నానంటూ నీవు రాసిన జాబు చూసి ఎంత మురిసిపోయానో అందాల బొమ్మ. నా కోడలు పిల్లను చూడాలనుకున్నప్పుడు వస్తున్నామన్న నీ జాబు నా మనసును ఊరడించింది. కానీ బాబు ఈ పల్లెటూరి పేదింటి గుడిసెలో ఇమడలేక ఆ పిల్ల పోదాం అన్న మాట



నీ కోసం ఎదురుచూస్తూ నా కళ్ళకు నీవు కనపడ గానే ఆనందంతో 'ఉప్పొంగి ఆనంద భాష్పాలు వస్తు న్నాయి. అంతే మాబు నేనెందుకు ఏడుస్తున్నాను. ఏడవటంలేదు బాబూ' అంటూ నా కళ్ళ వెంట వస్తున్న కన్నీటిని ఆమె కొంగుతో తుడుస్తూ 'ఇక నాకు ఏ బెంగా లేదు బాబు. నువ్వు ఉన్నావుగా కొండంత అండ.'

మాత్రం నా గుండెల్లో గునపమై గుచ్చింది. అయినా కొంగుచాటున ఎన్నాళ్ళు ఉంచుకుంటాను. నీ చదువుకు తగిన పెద్ద బంగ్లాలో ఉండాలి. కారులో తిరుగుతూ నువ్వు సూటు బూటు వేసుకోవాలి అన్న నా కలలు ఆ బాధను దూరం చేశాయి. నీకు వీడ్కోలు చెప్పమన్నాయి. అప్పటి నుండి నీ జాబు కోసం నీ కోసం ఎదురుచూస్తూ ఒంటరిగా నా బతుకును ఈడుస్తూ ఉన్నాను' అంటూ ఒక్కసారిగా బావురుమన్న ఆ అవ్వను చూసి నా గుండె చలించింది. నిజంగా - అమ్మ ఆలనా పాలనా ఆందోళన చివరకు ఆవేదన ఇలా ఉంటుందా? అనే ఆశ్చర్యం వేసింది. సృష్టిలో ఇన్నాళ్ళు ఏం పోగొట్టుకున్నానో అదే విలువైనదని తెలుసుకున్నాను. ఆ రోజు 'అమ్మ' ఆఖరి క్షణం అనాథగా మిగలకూడదు' అని అనుకుంటూ ఆలోచ నలో పడ్డ నన్ను అవ్వ బాబూ అని మందలించింది. 'అమ్మా నాతో ఏదో మాట్లాడి నీ ఒంటరితనాన్ని దూరం చేద్దామని వచ్చిన నాకు నీ మాతృప్రేమ మాధు ర్యాన్ని తెలుసుకునే భాగ్యం కలిగించావు' అని అవ్వ కాళ్ళకు నమస్కరించాను. అమ్మ ఆవేదన తెలుసు కునే అవకాశం లేకుండా అనాథనన్న మాట నా గుండెలపై బరువుగా పడింది. కన్నీరవుతున్న నన్ను 'లే బాబూ ఎందుకు ఏడుస్తున్నావు. ఈ లోకంలో ఎవ్వరూ అనాథలు కారు బాబు. అమ్మ లేని వారికి 'భరతమాతే' తల్లి అవుతుంది. ప్రకృతి ఒడి బడిగా మారుతుంది బాబు' అంటూ నన్ను ఓదార్చి పైకి లేపి 'నిన్ను చూడగానే నా బాబు అను కొని ఏదేదో చెప్పి నిన్ను ఏడిపించాను. ఏమీ అను కోకు బాబూ' అని వెంటనే 'ఇంటికి వెళ్ళాలి. చీకటి పడుతుంది' అని వెనక్కి తిరిగింది.

'అమ్మా' అని తనివితీరా పిలిచే భాగ్యం ఈ రోజు కల్గినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు మాతృమూర్తిని లాలించే అవకాశం ఇవ్వు అమ్మా అని అడిగిన తడువుగా వద్దు బాబు అని చిరున వ్వుతో తిరస్కరించింది. కన్నకొడుకుని ఎవరైనా ఏమైనా అంటారేమో అన్న భయంతో ఒంటరిగా ఉండటమే ఆనందమన్నది అమ్మ.

పోతున్నా బాబూ అని అనగానే ఏడుపు ఆగక కట్టలు తెంచుకున్నది. అయినా ఏం చేయను నన్ను విడిచి వెనక్కు వెళ్తున్న అవ్వకు ఇష్టం లేకపోయినా చేయి ఊపుతూ ఊపుతూ మూల మలుపు తిరిగే దాకా·చూసి వెనుదిరిగాను. అలా ఆ రోజుటి ఆ ... ఘడి యలను నెమరువేసుకుంటూ ఉంటాను. నిజంగా ఈ లోకంలో 'అమ్మ' అనే అదృష్టం ఎంతమందికి దక్కు తుంది. కన్నకొడుకు చూపు కోసం తల్లిపడే ఆవేదన ఎంద రకు చెందుతుంది. అందుకే అవ్వ ఆఖరి క్షణం అనాథ కాకూడదని ఈనాడు ఓ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ ఎంతోమంది అవ్వల అనురాగాన్ని పొందుతున్నాను.

★

